19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 29 జూన్ 2025 పేజీలు : 8

## నెలవారీ నేర సమీక్ష నిర్వహించిన కమిషనర్ గౌష్ ఆలం



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 28 :** కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో శనివారం కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా పోలీస్ కమీషనర్, పోలీసు అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వ భూములను ఆక్రమించే వారిపై మరియు అక్రమ రిజిస్ట్రేషన్ల పై ఉక్కుపాదం మోపాలన్నారు. సంబంధిత చట్టాలకనుగుంగా నిందితులపై కేసులు నమోదు చేయాలన్నారు. చిట్ ఫండ్ మోసాలు కూడా ఎక్కువగా నమోదు అవుతున్నందున వాటి పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టి బాధితులకు న్యాయం చేసేందుకు కృషి చేయాలన్నారు. పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను సరైన పద్ధతిలో అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్లను తరచూ సందర్శిస్తూ సిబ్బంది పనితీరును పర్య వేక్షిం చాలని సూచించారు. డివిజన్ల వారీగా ఏసీపీ అధికారులు ప్రతి నెలా నేర సమీక్షలు నిర్వహిం చాలని తెలిపారు. సీసీసీ ద్వారా వచ్చే ఫిర్యాదు లకు ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. ఆకస్మికంగా తలెత్తే శాంతిభద్రతల సమస్యలను ఎదుర్కొనేందుకు సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా వుంటూ బారికేడ్ లు , లాఠీలు, హెల్మెట్‌లు -2లో

## కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతి

# రాబోయే అసెంబ్లీలో బయట పెడతా

**-మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**-కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు ఇకపై మంత్రి చేతుల మీదుగా...**

**-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**

**-ముత్యంపేట సుగర్ ఫ్యాక్టరీని త్వరగా పున ప్రారంభించాలి...**

**-కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**





**చురకలు ప్రతినిధి కోరుట్ల జూన్,28,::ు** కోరుట్ల పట్టణ జీఎస్ గార్డెన్ లో శనివారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ల ఆధ్వర్యంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల ట్రాన్స్ జెండర్స్ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విచ్చేశారు ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలమని కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు కాంగ్రెస్ పార్టీ 9 రోజుల్లోనే 2 లక్షల 48 వేల 550 మంది రైతులకు రైతు భరోసా కింద 243 కోట్ల 33 లక్షల రూపాయలు రైతు ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు మాజీ మంత్రి హరీష్ రావు ఇటీవల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని మాట్లాడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల వివదిలోనే 49 వేల ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై అసెంబ్లీలో చర్చకు రమ్మంటే కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావులు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు నిజంగా మీరు తప్పు చేయకుంటే చర్చకు రావాలి కదా అని ప్రశ్నించారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కు సంబంధించిన నిధులను కూడా కాళేశ్వరం ప్రాజెక్టుకు మళ్ళించడం జరిగిందని దానిపై తాను మంత్రి అయ్యాక ఇటీవల హైదరాబాదులో ఆయా శాఖల అధికారులతో రివ్యూ నిర్వహించడం జరిగిందని దానిలో జరిగిన అవినీతిపై త్వరలోనే జరగబోయే అసెంబ్లీలో బయటపెడతానన్నారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తల కృషి చేయాలన్నారు తాను కూడా ఒక సామాన్య కార్యకర్త స్థాయి నుండి నేడు ఈ స్థాయిలో ఉన్నానని కేవలం అది కాంగ్రెస్ పార్టీలోనే సాధ్యమన్నారు కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేసే కార్యకర్తలకు తప్పకుండా గుర్తింపు ఉంటుందన్నారు ఇటీవల తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి -2లో

## దేశ భవిష్యత్తు యువతరం చేతుల్లోనే

**-కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్.**

**-మెగా జాబ్ మేళాకు విశేష స్పందన**



**చురకలు విలేకరి, కోరుట్ల, జూన్ 28:** దేశ భవిష్యత్తు నవతరం, యువతరం చేతుల్లోనే ఉందని, ఆడవాళ్లు మగవాళ్లు అనే బేధం లేకుండా ప్రతి ఒక్కరు తమ ప్రతిభను చాటుకొని ఉద్యోగాల్లో రాణించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. పట్టణంలోని కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్లో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా జాబ్ మేళా లో 1756 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ మెగా జాబ్ మేళా ద్వారా 556 యువతకు ఉపాధి కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.సంజయ్ మాట్లాడుతూ తెలంగాణలో యువతరం గళం ఎత్తితేనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని పేర్కొన్నారు. కొత్త తరం తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు గడించేలా ముందుకు తీసుకెళ్లవలసిన అవసరం ఉందన్నారు. యువత తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని తమ స్కిల్స్ ను ఉపయోగించి దేశ పునర్నిర్మాణానికి అవసరమైన మేధోసంపత్తిని పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. జాబ్ ప్రొఫైల్స్ రోజురోజుకు మారిపోతున్నాయని కృత్రిమ మేదస్సు ద్వారా సరికొత్త ప్రపంచం ఆవిష్కరణం కానుందని తెలిపారు. 30 ఏళ్ల క్రితం చైనా, ఇండియా స్థూల ఉత్పత్తిలో తలసరి ఆదాయంలో సరి సమానంగా ఉండేవన్నారు. కాలక్రమమైన చైనా అభివృద్ధి చెందిన దేశంగా వృద్ధి సాధించిందన్నారు. భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశం గానే మిగిలిపోయిందని పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో - 2లో

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**-విడతల వారిగా అర్హులకు అందిస్తాం.**

**-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 28:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని రాష్ట్ర ఎస్సి,ఎస్టి,మైనార్టీ వికలాంగులుగా సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం జగిత్యాల జిల్లాలోని బుగ్గారం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరి పత్రాలను, కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ చెక్కుల అర్హులైన లబ్ధిదారులకు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కలిసి పంపిణీ చేశారు. బుగ్గారం మండల కేంద్రంలోని పోచమ్మ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి అడ్లూరి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు సత్వరమే నిర్మాణాలు పూర్తి చేయాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నదని వివరించారు. అత్యంత పేదలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ ఇండ్లు మంజూరు చేశామని తెలిపారు. విడతల వారీగా ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే వారికి రాష్ట్ర ప్రభుత్వం ఇసుకను ఉచితంగా ఇస్తుందని వెల్లడించారు. సిమెంట్, స్టీల్ ధరలు తగ్గించేలా ప్రయత్నాలు చేస్తున్నదని వివరించారు. జిల్లా -2లో

# దేశ భవిష్యత్తు యువతరం చేతుల్లోనే

**మొదటి పేజీ తరువాయి....**భారతదేశం అభివృద్ధి చెందాలంటే మహిళలు విద్య ,వైజ్ఞానిక, ఉద్యోగ రంగాల్లో రాణించాలన్నారు. జాబ్ మేళాలో ఏ ఉద్యోగం సాధించిన జాయిన్ కావాలని, హైదరాబాదులో మహిళలకు ఏ అవసరం ఉన్న తనను సంప్రదించాలని సాయం అందించేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే సంజయ్ హామీ ఇచ్చారు. తొలిమెట్టు నుంచే మలీ మెట్టుకు చేరుకుంటామని, ఉన్నత ఉద్యోగంలో స్థిరపడేందుకు ఉద్యోగ అనుభవం దోహదం చేస్తుందని తెలిపారు. 75 కంపెనీలకు చెందిన ప్రతినిధులు ప్రత్యేకంగా స్టాల్స్ ఏర్పాటు చేసి కేటగిర్లవారీగా నిరుద్యోగ యువతకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఐటీ, ఫార్మా, ఫైనాన్స్, బ్యాంకింగ్ రంగాలకు చెందిన కంపెనీలు జాబ్ మేళాలో పాలుపంచుకున్నాయి.

# సంయమనం పాటిస్తున్నా....
# సహనాన్ని పరీక్షించొద్దు

## -రసమయికి ఎమ్మెల్యే కవ్వంపల్లి హెచ్చరిక



**చురకలు విలేఖరి, తిమ్మాపూర్ జూన్ 28:** గత బీఆర్ఎస్ హయాంలో అక్రమాలకు,ఆక్రమణలకు పాల్పడిన వారి భరతం పడతానని, ఎవరినీ వదిలే ప్రసక్తే లేదని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. శనివారం ఎల్ఎండీ కాలనీలో క్యాంపు కార్యాలయంలో తిమ్మాపూర్ మండలానికి చెందిన సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు ఆయన చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతుంటే పనీ పాట లేని రసమయి బాలకిషన్ , అతని అనుచరులు అడ్డగోలుగా ఆరోపణలు చేస్తూ బురుదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంత కాలంగా పథకం ప్రకారం అసత్యపు ఆరోపణలతో దుష్ప్రచారం కొనసాగిస్తున్నారని, అప్పుడప్పుడు ఖండించినా తీరుమార్చుకోవడం లేదన్నారు. ఇంతకాలం సంయమనం పాటిస్తూ వస్తున్నానని, ఇంకా సహనాన్ని పరీక్షించొద్దని కవ్వంపల్లి పేర్కొన్నారు. ఇక నుంచి ఎవరినీ వదిలి పెట్టే ప్రసక్తే లేదని ఆయన తేల్చి చెప్పారు. ఇప్పటికే బీఆర్ఎస్ నేతల అక్రమ కట్టడాలను, ఆక్రమణలు తొలగించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇక ముందు కూడా అలాంటి అక్రమార్కుల భరతం పడతానని ఆయన హెచ్చరించారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన దళిత బందులో అనేక అవకతవకలు జరిగాయని, బీఆర్ఎస్ కార్యకర్తలనే లబ్ధిదారులుగా ఎంపిక చేశారని, లంచాలు తీసుకొని యూనిట్లు ఇప్పించిన విషయం మానకొండూర్ నియోజకవర్గ ప్రజలందరికీ తెసుసని ఆయన పేర్కొన్నారు. దళిత బంధులో మూడు లక్షలు తీసుకొంటున్నారని సాక్షాత్తు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పిన విషయాన్ని ఆయన ఉటంకించారు. పదేళ్లు అధికారం కట్టబెడితే ఆటపాటలతోనే కాలంగడిపిన రసమయి పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టించిన పాపాన పోలేదని, పేదల సంక్షేమాన్ని గాలికొదిలారని ఎద్దేవా చేశారు. పదేళ్ల కాలంలో ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఎన్ని కట్టించావో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పేదలకు ఇళ్లు ఇవ్వలేని రసమయి కూడా పేదోళ్లకు ఇళ్లు ఇస్తుంటే జీర్ణించుకోలేక ఆ పథకం అమలుపై విషం చిమ్ముతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నదని చెప్పారు. బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షునికి కూడా ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామంటే ఇంతకు మించిన పారదర్శత ఇంకేముందని ఆయన ప్రశ్నించారు. వాస్తవాలు తెలుసుకోకుండా వాగడం సరికాదన్నారు. పేదల సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం కావాలని, ఆ లక్ష్య సాధన కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తున్నదని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన చెప్పారు. అమలులో ఉన్న ఉచిత బస్సు ప్రయాణాలపై బీఆర్ఎస్ వాళ్లు చెత్తవాగుడు వాగుతూ మహిళలను అవమానపరుస్తున్నారని ఆయన విమర్శించారు. ఉచిత విద్యుత్ ప్రయోజనాలను పేదలు పొందుతున్నారన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని దొడ్డు బియ్యానికి బదులుగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రైతులకు 2 లక్షల వరకు రుణాలను మాఫీ చేశామని, తాజా రైతు భరోసా కింద 9000 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు.

# కాలేశ్వరం ప్రాజెక్ట్ అవినీతి...

**మొదటి పేజీ తరువాయి...** నటరాజన్ తో జరిగిన సమావేశంలో పార్టీ కోసం కష్టపడే వారికి తప్పకుండా సముచిత స్థానం కల్పిస్తామని చెప్పడం జరిగిందన్నారు కావున కార్యకర్తలు కష్టపడి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలన్నారు రాష్ట్రంలో 28 శాతం బడ్జెట్ తన వద్ద ఉన్న శాఖలో ఉందన్నారు కావున ప్రతి శనివారం ఆదివారం జిల్లాలో అందుబాటులో ఉండి ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు ఎవరికి ఏ ఇబ్బంది ఉన్నా నేరుగా తన వద్దకు రావాలని సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానన్నారు అనంతరం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు కూడా మీ ద్వారానే పంపిణీ జరిగే విధంగా అధికారులను ఆదేశించారని కోరారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం పూడూరు ఖాదీ బోర్డు భూములను టిఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలకు నాయకులకు అమ్మడం జరిగిందని దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక ప్రత్యేక నిఘా విభాగాన్ని ఏర్పాటు చేసి దాని ద్వారా ఎంక్వయిరీ జరుగుతుందని త్వరలోనే దోషులకు శిక్ష పడడం ఖాయమన్నారు రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్ని మెజార్టీ స్థానాలు సంపాదించుకుంటే అంత నిధులు నియోజకవర్గానికి వస్తాయని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవచ్చన్నారు నియోజకవర్గంలోని ప్రతి మండలానికి సబ్ ప్లాన్ నిధులు అధిక మొత్తంలో మంజూరు చేయాలని కోరారు అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో ఏకైక రైతు ఆధారిత పరిశ్రమ అయినటువంటి ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని త్వరగా పున ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు గత ప్రభుత్వంలో ముత్యంపేట సుగర్ ఫ్యాక్టరీ పున నిర్మాణం కోసం తాను నల్ల బ్యాడ్జీని ధరించడం జరిగిందని ప్రతి నెల 22వ తేదీన నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి షుగర్ ఫ్యాక్టరీ వరకు పాదయాత్ర నిర్వహించడం జరిగిందన్నారు కావున ముత్యంపేట సుగర్ ఫ్యాక్టరీ పునఃప్రారంభం తర్వాతే తాను ధరించిన నల్ల బ్యాడ్జీని తొలగిస్తానన్నారు ఖాదీ బోర్డుకు సంబంధించిన కిసాన్ నగర్ పూడూరు భూముల్లో జరిగిన అవినీతి జరిగిందని దీనిపై పూర్తి విచారణ చేపట్టాలని కోరారు గత ఎమ్మెల్యే కాలేశ్వరం ప్రాజెక్టులో 100 కోట్ల కమిషన్ తీసుకున్నారన్నారు మెట్పల్లి పట్టణంలో గల ఖాది బోర్డు కు సంబంధించిన భూముల్లో షట్టర్లు పెట్రోల్ బంకులు ఉన్నాయని వాటి ద్వారా ఎంత ఆదాయం వస్తుంది అనేది ఇప్పటి వరకు ఎవరికీ తెలియదన్నారు దానిపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని కోరారు గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో మాజీ మంత్రి స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు కోరుట్ల పట్టణంలో 5000వేల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టారని మళ్లీ కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గంలో సుమారు 3500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు గత ప్రభుత్వాలు మాటలకే కానీ చేతల్లో లేవని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉచిత బస్సు 200 యూనిట్ల విద్యుత్ 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ గత పది సంవత్సరాలు టిఆర్ఎస్ ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా రేషన్ దుకాణాల ద్వారా పేదలు కూడా కడుపునిండా తినాలని సంకల్పంతో రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు కావున కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకొని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలిపే లక్ష్యంగా కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో పాటు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, కొమిరెడ్డి విజయ్ ఆజాద్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నెలవారీ నేర సమీక్ష నిర్వహించిన కమిషనర్ గౌష్ ఆలం

**మొదటి పేజీ తరువాయి....** వంటివి సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు.ఎస్ హెచ్ ఓలుగా విధులు నిర్వహిస్తున్న ఎస్సై, ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులు పోలీస్ స్టేషన్ మేనేజ్మెంట్ను సక్రమంగా నిర్వహించాలని, పోలీస్ స్టేషన్ మరియు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. రికార్డుల నిర్వహణ సరైన పద్ధతిలో ఉండాలని, నమోదైన కేసుల వివరాలు సీసీటీఎన్ఎస్లో నమోదు చేయాలని సూచించారు. పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించి, వాటికి గల కారణాలను తెలుసుకుని త్వరగా పూర్తి చేయాలని అన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో స్వాధీనం చేసుకున్న వాహనాలను రికార్డుల్లో నమోదు చేయాలని, వదిలివేయబడిన వాహనాలను వేలం వేసేందుకు పై అధికారులకు తెలియజేయాలని చెప్పారు.రికార్డు నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షన్, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, పాయింట్ బుక్ల ఏర్పాటు, సమన్ల జారీ వంటి విధులను సమర్థవంతంగా నిర్వహించాలని పోలీస్ సిబ్బందికి సూచించారు.డివిజన్ను సెక్టార్లుగా విభజించి, ప్రతి సెక్టార్కు ఏఎస్సై లేదా హెడ్ కానిస్టేబుల్ను ఇంచార్జ్గా నియమించాలని, తిరిగి సెక్టార్లను రెండు మూడు గ్రామాలతో కలిపి సబ్-సెక్టార్లుగా విభజించి వాటికి పోలీస్ కానిస్టేబుళ్లను కేటాయించాలని ఆదేశించారు. దీని ద్వారా క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకోవడంతోపాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని తెలిపారు.రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలని, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని, ప్రతి నెలా వారికి సంబంధించిన కొత్త సమాచారం సేకరించి నమోదు చేసుకోవాలని అన్నారు.గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా, పి.డి.ఎస్. బియ్యం అక్రమ రవాణా, పేకాట స్థావరాలను గుర్తించి వాటిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. గంజాయి నిర్మూలనలో భాగంగా స్థానిక పాఠశాలలు, కళాశాలల్లో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.సైబర్ నేరాల సంఖ్య పెరుగుతున్నందున ప్రజల్లో వాటిపై అవగాహన పెంచాలని, పెండింగ్ వారెంట్లను అమలు చేయాలని ఆదేశించారు.రోడ్డు ప్రమాదాలపై చర్చించి, తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ హెూల్స్గా గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.ప్రభుత్వ భూములను ఆక్రమించేవారిపై మరియు అక్రమ రిజిస్ట్రేషన్ల పై ఉక్కుపాదం మోపాలన్నారు. సంబంధిత చట్టాలకనుగుంగా నిందితులపై కేసులు నమోదు చేయాలన్నారు. చిట్ ఫండ్ మోసాలు కూడా ఎక్కువగా నమోదు అవుతున్నందున వాటి పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టి బాధితులకు న్యాయం చేసేందుకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ , ఏసీపీలు వెంకటస్వామి (టౌన్), హుజురాబాద్ ఏసీపీ వి మాధవి , యాదగిరి స్వామి (ట్రాఫిక్), శ్రీనివాస్ (ఎస్బి), వేణుగోపాల్ (సీటీసీ), లతో పాటు కమిషనరేట్లోని అన్ని విభాగాల, పోలీస్ స్టేషన్ల, సర్కిల్లకు చెందిన ఇన్స్పెక్టర్లు, హెడ్ క్వార్టర్స్ లోని అన్ని విభాగాల రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ఎస్ హెచ్ ఓలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**మొదటి పేజీ తరువాయి...** కలెక్టర్ బి.సత్యప్రసాద్ మాట్లాడుతూ ఇండ్ల మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణం మొదలు పెట్టాలని సూచించారు. బేస్మెంట్, ఇతర దశలు పూర్తి కాగానే గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శి, మున్సిపాలిటీల్లో వార్డ్ ఆఫీసర్ల దృష్టికి తీసుకెళ్లాలని, వారు ఆన్లైన్లో నిర్మాణ దశను తెలియజేసి ప్రభుత్వం నుండి బిల్లులు త్వరగా అందేలా చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు 191 అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు.కల్యాణ లక్ష్మి 17 చెక్కులు 1 7 లక్ష ఒకవైతొమ్మిది వందల తొంబై ఏడూ చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవిన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, హౌసింగ్ పీడీ ప్రసాద్, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు ఘన స్వాగతం పలికిన సుజిత్‌రావు



**చురకలు ప్రతినిధి, మెట్‌పల్లి ,జూన్ 28 :** కోరుట్ల నియోజవర్గానికి మొట్టమొదటిసారిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ మైనార్టీ,వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి ఘన స్వాగతం పలికిన టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు...ఈ కార్యక్రమంలో మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,మెట్టుపల్లి పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఖుతుబ్బుదిన్ పాషా,రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మారుతి, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి,AMC డైరెక్టర్,కోరుట్ల నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అందే భవిత రాణి, పాషా,నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చెన్న మమత,నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ ఉప అధ్యక్షురాలు మైస లక్ష్మీ,నియోజక వర్గ మహిళా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యురాలు అందే లలిత,మహిళ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యురాలు చిప్ప సుభద్ర, కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోడిమ్యాల దీపక్ రాజ్, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గంధం రాజేశం, మల్లాపూర్ మండల ఫిషర్మాన్ అధ్యక్షులు రోడ్డ రాజు,ఇబ్రహీంపట్నం మండల సేవాదళ్ అధ్యక్షులు గూడా సొల్లు ,ముత్యం రెడ్డి,మల్లాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మల రాజు,ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్, కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుంటాల వికాస్,కాంగ్రెస్ నాయకులు వెంకటగిరి,కల్లెడ గంగాధర్ మామిడి ,రాజశేఖర్ రెడ్డి ఇప్పపెల్లి గణేష్,మొగలి రాజేందర్ గోపిడి నరేశ్, మిట్ట పెల్లి మహేష్,మసూల చిన్నయ్య, బైండ్ల శ్రీకాంత్,పిట్టల వెంకటేష్ ,కోరే రాజ్ కుమార్, ముద్దం ప్రశాంత్,మజ్జు, వేల్పుల దాస్,కనుక దినేశ్,రెబ్బాస మల్లేష్ రమేష్,దాస్,బద్దం సుధాకర్ రెడ్డి, ఉప్పులుటి రమేశ్,బద్దం ఎల్లా రెడ్డి,పన్నాల జీవన్ రెడ్డి,నల్లపోతురాజు శ్రీకాంత్,జాకీర్,జగన్ కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల ,సిబ్బంది మారిన చరవాణి నంబర్లు

## -నెంబర్లు వెల్లడించిన ఇబ్రహింపట్నం ఎఇ సతీష్



**చురుకలు విలేకరి ఇబ్రహింపట్నం జున్ (28) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం,మండల పరిధిలోని గ్రామీణ సెక్షన్ల విద్యుత్ అధికారులు, సిబ్బంది చరవాణి నంబర్లు పాత వాటి స్థానంలో కొత్తవి మనుగడలోకి వచ్చినట్లు ఇబ్రహింపట్నం ఎఇ సతీష్ శనివారం తెలిపారు. వినియోగదారులు గమనించవలసింది. ఏదైనా విద్యుత్ సంబంధిత సమస్యలు పరిష్కారం మరియు సేవల కొరకు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సంబంధిత సిబ్బందికి ఆయా ప్రాంతాల వినియోగదారులు ప్రాథమికంగా ఫోన్ ద్వారా సంప్రంచవలసిందిగా ఎఇ కోరారు.

**అధికారులు...**

సతీష్, ఏఈ/ఇబ్రహీంపట్నం 8712486416,డి రాజేష్ - సబ్ఇంజనీర్-ఇబ్రహింపట్నం 8712486422,కె. ప్రశాంత్ కుమార్, ఏఈ/మేడిపల్లి వెస్ట్ - 8712486442, సిహెచ్. ఇండెల్ -సబ్ ఇంజనీర్-మేడిపల్లి వెస్టు- 8712486443,

**ఇబ్రహీంపట్నం విభాగం సబ్ స్టేషన్లు:**ఇబ్రహింపట్నం:8712486412 ,గోదుర్ : 8712486411. యామపుర్: 8712486410. వేములకుర్తి:8712486413. సిబ్బంది: ఇబ్రహింపట్నం సెక్షన్..సాంబామూర్తి-సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్: 8712486417.గంగాధర్ - ఇబ్రహింపట్నం,లైన్ ఇన్స్పెక్టర్: 871248620,ఫ్రాంక్లిన్ - గోదుర్,లైన్ ఇన్స్పెక్టర్: 8712486419.శ్రీధర్ - ఇబ్రహింపట్నం లైన్మన్: 8712486418.శ్యామ్-గోదుర్, లైన్మన్:8712486419.రాజు - వేములకుర్తి-లైన్ మెన్- 8712486421.

**మేడిపల్లి వెస్టు సెక్షన్ :సబ్‌స్టేషన్లు...**

అమ్మకపెట్-8712486435, వర్షకోండ-8712486438,మేడిపల్లి వెస్టు-8712486436. బండలింగాపుర్-8712486437., సిబ్బంది:మేడిపల్లి వెస్టు సెక్షన్...అనతం -బండలింగాపుర్-లైన్ ఇన్స్పెక్టర్: 9493546306,నర్సయ్య-మేడిపల్లి వెస్టు,లైన్ ఇన్స్పెక్టర్: 8712486441. రాము -వర్షకోండ లైన్మన్: 8712486439 వెంకటేశం - బండలింగాపుర్ లైన్మన్: 8712486440.

# అదృశ్యమైన బాలుడు జగిత్యాలలో లభ్యం



## సురక్షితంగా కుంటుబ సభ్యుల చెంతకు

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జున్ (28) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని ములరాంపుర్ గ్రామం లో అదృశ్యమైన యువకుడు సురక్షిత ఇంటీకీ చేరాడు. బందువులు,స్థానికులు తెరిపిన వివరాలు ఇలా ఉన్నాయి.ములరాంపుర్ గ్రామనికీ చెందిన కందుకురి శ్రీధర్-వనిత ల కుమారుడు కందుకూరి శ్రీకర్ (15) గురువారం ఉదయం ఆర్టీసీ బస్సులో వెళ్ళిన విషయం తెలిసిందే. శనివారం జగిత్యాల జిల్లా కేంద్రం లో బస్సు స్టెషన్ ప్రాంగణంలో తిరుగుతున్న శ్రీకర్ ను పలు సామజిక మాద్యమాలలో రెండు రోజులుగా ఆదృష్యంమైన బాలుడు గా గుర్తించి కుంటుబ సభ్యులకు సమాచారం ఇవ్వగా . జగిత్యాల లోని శ్రీకర్ బందువులు ను సురక్షితంగా ఉంచుకోని వారికుంటుబ సభ్యుల కు అప్పగించగా ప్రస్తుతం ములరాంపుర్ లోని తల్లిదండ్రులు చెంత సురక్షితంగా ఉన్నాడు. దింతో కుంటుబ సభ్యులు గ్రామస్తులు, బందువులు ఉపిరి పీల్చుకున్నారు.

# త్వరితగతిన సన్న బియ్యం పంపిణీ చేయాలి



## -రేషన్ దుకాణం పరిశీలనలో ఇబ్రహింపట్నం తహసీల్దార్ వరప్రసాద్

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జూన్ (28) :** త్వరితగతిన రేషన్ దుకాణాలలో ప్రజలకు పంపిణీ కోసం 3 కోట బియ్యన్ని వెంటనే పంపిణీ చేయాలని ఇబ్రహీంపట్నం తాహసిల్దార్ వర ప్రసాద్ అన్నారు.శనివారం మండలంలోని ఎర్దండి,డబ్బా గ్రామాలలో రేషన్ దుకాణలను తనిఖీ చేసి బియ్యం పంపిణీ నీ,రికార్డుల ను పరిశీలించారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామలలో 3 నెలల కోట రెషన్ కార్డుల వారిగా పంపిణీ చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చుడలన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్, సిబ్బంది, రేషన్ దుకాణం దారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన వ్యవసాయ శాఖ అధికారి



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జూన్ (28) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలకేంద్రం, మండలం లోని అయా గ్రామలలో శనివారం ఇబ్రహింపట్నం వ్యవసాయ అదికారి అకు రాజ్ కుమార్ ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా దుకాణాల లో ఉన్న ఎరువులు,వాటి వివరాలు బిల్ బుక్స్ రిజిస్టర్ ఈపాస్ మిషన్ లో అమ్మకాలు ను పరిశీలించారు.అనతరం ఎఓ మాట్లాడుతు ఎరువుల తప్పకుండా ఈ పాస్ ద్వారా మాత్రమే అమ్మకాలు చేపట్టాలని, రైతులు కూడా తమకు అవసరం ఉన్నంతవరకే యూరియా కొనుగోలు చేయాలని, సీజన్ కు మొత్తం అవసరమైన యూరియాని ఒకేసారి కొనుగోలు చేయకుండా అవసరానికి తగినట్లు తీసుకొవలని వ్యవసాయ అదికారి సుచించారు. ఈకార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ శాఖమాత్యులు లక్ష్మణ్‌కు సన్మానం



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి ,జూన్ 28 :** కోరుట్ల నియోజకవర్గానికి మొట్టమొదటిసారిగా మంత్రి హెూదాలో వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని టిపిసిసి నాయకులు మాజీ సర్పంచ్ కొమి రెడ్డి లింగారెడ్డి కోరుట్ల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఘనంగా సన్మానించినారు ఇట్టి సన్మాన కార్యక్రమంలో గంగోని బాలయ్య ఎర్ర పూర్ లావుడియా మధు నారాయణ రెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర సమయంలో రక్తదానం చేసిన ఇంద్రసేన యూత్ సభ్యుడు





**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , జూన్ 28 :** పట్టణంలోని ప్రయివేటు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న లక్ష్మీ అను మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం ఒ పాజిటివ్ రక్తం అవసరం అని పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్ ఇంద్రసేన యూత్ అధ్యక్షుడు సోమిడి రఘు ని సంప్రదించగా ఇంద్రసేన యూత్ సభ్యుడు, సామాజిక సేవకుడు లిఅరిసే రాజ మురళి కి సమాచారం తెలుపగా మురళి వెంటనే స్పందించి బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది.అరిసే రాజ మురళి తను ఇంతవరకు రక్తం ఇవ్వలేదని, ఎవరికైనా అవసరం అయితే చెప్పమని 2 రోజుల క్రితం ఫోన్ చేసి చెప్పాడు. ఈరోజు ఫోన్ చేసిన వెంటనే బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది.అత్యవసర సమయంలో రక్తదానం చేసి ప్రాణధాతగా నిలిచిన అరిసే రాజ మురళి ని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్ ఇంద్రసేన యూత్ అధ్యక్షుడు సోమిడి రఘు పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.

# కోరుట్లలో మంత్రి అడ్లూరికి ఘన స్వాగతం

**చురకలు విలేకరి, కోరుట్ల, జూన్ 28 :** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మొదటి సారి కోరుట్లకు వచ్చిన సందర్భంగా శనివారం ఆయనకు అంబేద్కర్ యువ జన సంఘాల ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా కాంగ్రెస్‌పార్టీ కోరుట్ల నియోజకవర్గ



ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, అంబేద్కర్ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ తో పాటు సంఘ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహేబ్ బి ఆర్ అంబేద్కర్ ఆశయాల కొనసాగింపు లో ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ సంఘాల రాష్ట్ర నాయకులు బలిజ రాజరెడ్డి, సీనియర్ నాయకుడు పసుల కృష్ణ ప్రసాద్, మాజీ కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మణ్, నాయకులు రాజనర్సయ్య, లక్ష్మీ నారాయణ, నరేష్, మురళి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి పీవి చేసిన సేవలు చిరస్మరణీయం

**-జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 28 :** భారత దేశానికి ప్రధానిగా ఉన్న కాలంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ తాటిపర్తి విజయ లక్ష్మి దేవేందర్ రెడ్డి అన్నారు. దేశ గతిని మార్చిన మహా నేత పీవి నర్సింహారావు అని కొనియాడారు. హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో నిర్వహించిన మాజీ ప్రధానమంత్రి, భారతరత్న పీవి నర్సింహారావు జయంతి కార్యక్రమం రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత రావు అధ్యక్షతన జరుగగా విజయలక్ష్మి పాల్గొని మాట్లాడారు. పీవి చిత్రపటానికి పూల మాల వేసి నివాళు లు అర్పిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ దేశం క్లిష్ట పరిస్థితిలో ఉండగా ఆయన దేశ ప్రధాన మంత్రిగా బాధ్యతలు స్వీకరించారని గుర్తు చేశారు. తనకున్న ప్రతిభ చతురతతో ఆర్థిక సంస్కరణల ద్వారా దేశ గతినె మార్చిన తెలుగు బిడ్డ పీవి అని అన్నారు. తొలి



తెలుగు ప్రధానిగా,ఆర్థిక సంస్కరణలకు రూపకర్తగా ఆయన ఖ్యాతిని గడించారన్నారు. ఇలాంటి నేతను స్మరించుకోవడం అదృష్టంగా భావిస్తున్నా నని విజయలక్ష్మి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు కర్ర సత్యప్రసన్న రెడ్డి, నాగిరెడ్డి రజిత, ఉన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తాం

**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి, జూన్ 28 :** స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ జన సమితి పార్టీ పక్షాన పోటీ చేస్తామని ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల ముఖ్య నాయకులు అన్నారు.రాష్ట్ర పరిశీలకుల పర్యవేక్షణలో శనివారం మెట్ పల్లి లోని కంతి మోహన్ రెడ్డి స్వగృహంలో గల పార్టీ కార్యాలయంలో ఉమ్మడి జిల్లాల ముఖ్య నాయకులతో ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. పార్టీ పక్షాన ప్రొఫెసర్ కోదండరాం నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ తో అలయన్స్ లో గానీ, ఒంటరిగా గానీ పోటీ చేయడానికి సిద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సాధన తో పాటు గత పదేండ్ల నిరంకుశ పాలనలో కూడా ఉద్యమ కారులుగా తెలంగాణ




జన సమితి పార్టీ నేతలు, కార్యకర్తలు చేసిన కృషిని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం రాష్ట్ర వ్యాప్తంగా కృషి చేసిన తీరును వివరించారు. ఉమ్మడి కరీంనగర్, ఆది లాబాద్ జిల్లాల్లో పోటీ చేసి తప్పకుండా గెలవబోయే స్థానాల వివరాలను రాష్ట్ర ఎన్నికల పరిశీలకులకు ఆయా జిల్లాల అధ్యక్షులు వివరించారు. ఎంపిటిసి, జడ్పీటిసి, సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో ఖచ్చితంగా పోటీ చేయడమేనని నిర్ణయించారు. స్థానికంగా ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ సమయస్పూర్తితో పోరాటం చేస్తున్న పార్టీ నేతలను, కార్యకర్తలను ఈ సందర్భంగా అభినందించారు. ఈ సమావేశంలో తెలంగాణ జన సమితి పార్టీ ఎన్నికల సన్నాహక సబ్ కమిటీ నాయకులు కుంట్ల ధర్మార్జున్, గోపగాని శంకర్ రావు, కంతి మోహన్ రెడ్డి, నిజ్జన రమేష్, రాష్ట్ర నాయకులు ముక్కెర రాజు, సర్దార్ వినోద్ కుమార్, జగిత్యాల, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, బొజ్జ కనకయ్య, ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ ఆరేపల్లి విజయ్ కుమార్, మహిళా విభాగం రాష్ట్ర నాయకురాలు అరికెళ్ల స్రవంతి, కరీంనగర్ జిల్లా కన్వీనర్ మోర గణేష్, కరీంనగర్ జిల్లా యువజన సమితి అధ్యక్షులు కర్రే సతీష్ యాదవ్, జగిత్యాల జిల్లా కార్యదర్శి చింతకుంట శంకర్, నాయకులు కాట దశరథ రెడ్డి, ఏశాల గంగారెడ్డి, కంతి రమేష్, శనిగరపు అశోక్, వన్నెల శశి కుమార్, మ్యాన సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాద ఘటన బాధాకరం

**-బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం**
**-రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**చురకలు విలేకరి, కోరుట్ల, జూన్ 28 :** కోరుట్ల పట్టణంలో ఇటీవలే విగ్రహాల తయారీ కేంద్రం వద్ద జరిగిన విద్యుత్ ప్రమాద ఘటన బాధాకరమని, బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.



శనివారం కోరుట్ల పట్టణంలోని పర్యటించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్, కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావులతో కలసి విద్యుత్ ప్రమాద బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నుండి బాధిత కుటుంబాలకు మంజూరు చేసిన చెక్కులను మంత్రి అడ్లూరి పంపిణీ చేశారు. అనంతరం మంత్రి అడ్లూరి మాట్లాడుతూ విగ్రహాల తయారీ కేంద్రం వద్ద జరిగిన విద్యుత్ ప్రమాద ఘటన తనను తీవ్రంగా కలిచి వేసిందని, బాధిత కుటుంబాలకు ప్రభుత్వపరంగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి నాయకులు జువ్వాడి కృష్ణారావు, పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ బాటిలే ప్రమాద సూచిక..

**-వాహనదారుల ఇబ్బందులను పట్టించుకోని అధికారులు**



**చురకలు విలేకరి, మల్లాపూర్, జూన్ 28 :** అధికారుల నిర్లక్ష్యమో కాంట్రాక్టర్ అలసత్వమో గాని రోడ్డు మల్లాపూర్ నుంచి మెట్ పల్లి వెళ్లే రహదారి సిరిపూర్ గ్రామ శివారులో రోడ్డు మధ్యలో ఏర్పడిన గుంతను పూడ్చక పోవడంతో వాహనదారులు ఇక్కట్లను ఎదుర్కొంటున్నారు. దగ్గరి వచ్చేసరికి రోడ్డు మధ్యలో ఉన్న గుంత కనబడకపోవడంతో ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇటీవల మండలానికి చెందిన ఓ దంపతులు ద్విచక్రవాహనంపై వస్తుండగా కింద పడి గాయాలబారిన పడ్డారు. అటువెళ్తున్న వారు దీన్ని గమనించి ఒక కట్టెకు వాటర్ బాటిల్ పెట్టి ప్రమాద హెచ్చరిగా ఉంచారు. ప్రతి నిత్యం ఈ దారిగుండ వందలాది వాహనాలు వెళ్తుంటాయి. అధికారులు చూసినా చూడనట్లు వ్యవహరించడం సరికాదని మండల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు పెద్ద ప్రమాదం జరుగకముందే చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## పెండింగ్‌లో ఉన్న డిఏ బకాయిలు చెల్లించాలి

**చురకలు విలేకరి, రాయికల్, జూన్ 28 :** సిపిఎస్ ఉపాధ్యాయుల పెండింగ్ డిఏ బకాయిలు ప్రతి నెల విడుదల చేసి చెల్లించాలని పిఆర్టియు టిఎస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఏర్పాటు చేసిన సాయంకాల సమావేశంలో పెండింగ్లో ఉన్న డి ఏ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని చర్చించారు. ఒకే సారి చెల్లించాల్సిన డిఏ బకాయలు విడతల వారిగా ఇస్తున్నందున పెండింగ్ పెట్టకుండా వెంటనే ఉద్యోగుల ఖాతాలో జమ చేయాల ని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అంతడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య, అసోసియేట్ అధ్యక్షులు కడకుంట్ల అభయ్ రాజ్, కార్యదర్శి చెట్పల్లి బాపురావు, సిలివేరి రమేష్, ఊసకోల రాములు పాల్గొన్నారు.

## గోరింటాకు శరీరంలోని వేడిని తగ్గిస్తుంది



**చురకలు విలేకరి, రాయికల్, జూన్ 28 :** ఆషాడ మాసంలో చేతులకు గోరింటాకు పెట్టుకోవడం వల్ల శరీరంలోని వేడి తగ్గుతుందని మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు అన్నారు. శనివారం రాయికల్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో గోరింటాకు సంబరాలు నిర్వహించారు. ఎన్నో ఔషధ గుణాలున్న గోరింటాకు ఈ ఆషాడ మాసంలో పెట్టుకోవడం వల్ల శరీరంలోని వేడి తగ్గడంతో పాటు చేతులకు ఆనందాన్ని తీసుకు వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పొన్నం రమేష్, రవీందర్,మల్లేశం, గంగ జమున,సత్యనారాయణ,అలీ రాజా,తిరుమల,గంగాధర్,వనిత,శివానందం, గంగాధర్,యాస్మిన్ ఫాతిమా,పద్మజ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల సమస్యలపై మంత్రికి వినతి



**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి, జూన్ 28 :** ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను శనివారం గురుకులాల రాష్ట్ర కమిటీ సభ్యులు గౌరు మంతుల సురేందర్, మరియు జగిత్యాల జిల్లా పేరెంట్ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని గురుకులా లలో ఉన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలో ఉన్న గురుకుల పాఠశాలలో ఎక్కడెక్కడ వాటర్ సమస్య ఉందో అక్కడ మిషన్ భగీరథ వాటర్ లైన్ ఏర్పాటు చేయాలని,గురుకుల పాఠశాల కోసం స్థలం కేటాయించిన వాటిలో వెంటనే పర్మినెంట్ బిల్డింగ్ ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో గోరుమంతుల సురేందర్,రాష్ట్ర కమిటీ సభ్యులు,జగిత్యాల జిల్లా పేరెంట్ కమిటీసభ్యులు మోర్తతి శ్రీనివాస్,సాయికుమార్ తదితరులుపాల్గొన్నారు.

# పీ.వీ ఈ జిల్లా గడ్డపై జన్మించడం మనకు గర్వ కారణం

**-సొంత భూములు పంచిపెట్టి భూసంస్కరణలను ప్రవేశపెట్టిన మహనీయుడు**
**-హనుమకొండలో పీవీ జయంతి సందర్భంగా నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 28 :** భారతరత్న,ప్రధానమంత్రి పదవిని చేపట్టిన ఏకైక తెలుగు తేజం, మన తెలంగాణ గడ్డలోని వంగర ముద్దుబిడ్డ పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా,శనివారం హనుమకొండలో ఎమ్మెల్సీ మధుసూద నాచారి,మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ లతో కలిసి,హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ.. నిరాడంబర జీవితానికి,రాజనీతికి నిలువెత్తు నిదర్శనం దివంగత పీవీ నరసింహారావు అన్నారు.ల్.ఆ మహానుభావుడు దేశానికి చేసిన సేవల గురించి ఈరోజు ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.పీవీ రాజకీయవేత్త మాత్రమే కాదు... బహుభాషావేత్త, కవి, రచయిత , జర్నలిస్టు, అనువాదకుడిగా అపార జ్ఞానం సంపాదించిన మహోన్నతుడు పీవీఅని, తన భూములను పేదలకు పంచి ఉమ్మడి రాష్ట్రంలో భూ సంస్కరణలకు బీజం వేసిన భూదాత.దేశం ఆర్థికంగా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో ప్రధానిగా పీవీ చేపట్టిన సంస్కరణలు దేశ ఆర్థిక ప్రగతికి పునాది వేశాయని పేర్కొన్నారు.కాకతీయ పత్రికలో జర్నలిస్టుగా పీవీ తన జీవిత ప్రస్తానాన్ని ప్రారంభించి అంచెలంచెలుగా ఎదిగారు.మంత్రిగా,ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రిగా,ప్రధాన మంత్రి వరకు అనేక ఉన్నత పదవులు చేపట్టి ఆ పదవులకే వన్నె తెచ్చిన నాయకుడు.భారత దేశంలో రాజకీయాల్లో అపర చాణక్యుడు అనగానే సామాన్య ప్రజలకు కూడా గుర్తుకొచ్చే పేరు పీవీదేనని చెప్పారు. హైదరాబాద్ సంస్థానాన్ని భారత్ లో కలిపేందుకు జరిగిన 'తెలంగాణ విమోచన ఉద్యమం'లో కీలక పాత్ర వహించి అఖండ భారతావని కోసం క్రుషి చేసిన మహనీయుడు మన పీవీ...తెలుగు దనానికే రీవీ అన్నారు. హంగు, ఆర్భాటాలు లేని సాదా సీదా నేతఅని.. ఎదిగే కొద్దీ ఒదిగి ఉంటూ దేశానికి ఆదర్శంగా నిలిచిన నాయకుడన్నారు.

# హుస్నాబాద్‌లో నలుగురు మంత్రుల పర్యటన నవ్వుల పాలు

**-మెడికల్ కళాశాలే రాలేదు పి.జి కాలేజ్ పెట్టడం ఎలా సాధ్యం**
**-నేడు కాంగ్రెస్ హయాంలో హుస్నాబాద్ ప్రాంతం కబ్జాలకు, దోపిడీకి కేరాఫ్ అడ్రస్ గా మార్చారు**
**-హుస్నాబాద్ మాజీ శాసనసభ్యుడు వొడితల సతీష్ కుమార్ ధ్వజం**



**చురకలు ప్రతినిధి కరీంనగర్, జూన్ 28 :** గడచిన 10సంవత్సరాలలో హుస్నాబాద్ రూపు రేఖలను మార్చి 100% అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లిన బిఆర్ఎస్ పార్టీపై విమర్శలు చేయడానికి , అభివృద్ధి పనుల పేరిట హుస్నాబాద్ కు వచ్చి, ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చి, అవాకులు చవాకులు పేల్చి, ప్రజలకు ఒరగబెట్టింది ఏమీలేక, నలుగురు మంత్రులు నవ్వుల పాలయ్యారని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ధ్వజమెత్తారు. శనివారం హుస్నాబాద్ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సతీష్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. నలుగురు మంత్రుల పర్యటన కొత్త సీసాలో పాత సారాయిని పోసినట్లు, పేలవంగా చెప్పగా సాగిందని విమర్శించారు.టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపాదనలు పంపిన పనులకు మంజూరు వస్తే అట్టి మంజూరైన పనులకు శిలాఫలకం పెట్టుకొని అభివృద్ధి పేరిట శంకుస్థాపనలు చేయడం కాంగ్రెస్ కపటనాటకానికి కేరాఫ్ అడ్రస్‌గా చరిత్రలో నిలిచిపోతుందని ఎద్దేవ చేశారు. 2023 ఎన్నికల సమయంలో హుస్నాబాద్ ప్రజలకు కాంగ్రెస్ పార్టీతో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ ఇచ్చిన హామీలు ఏ మాత్రం అమలు కాకపోగా అభివృద్ధి పేరిట మంత్రుల పర్యటనను పెట్టుకొని ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారని దుయ్యబట్టారు గౌరవెల్లి ప్రాజెక్టు నిర్వాసితులకు 30 లక్షల రూపాయలు ఇప్పిస్తానని డాంబికాలు పలికిన పొన్నం ప్రభాకర్ మంత్రి అయ్యాక సైతం ఇచ్చిన హామీ అమలు చేయకుండా కేవలం 19 పరిహారం మాత్రమే అందించి నిర్వాసితుల జీవితాలతో పరిహాసమాడాలని మండిపడ్డారు గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి కాకుండా నాడు గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు వేయించింది ఇప్పుడున్న ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ అని కేసు వేసిన సర్పంచ్ రాజిరెడ్డి అనే వ్యక్తి ఇప్పుడు ఇదే పొన్నం ప్రభాకర్ ను విమర్శిస్తూ మంత్రికి దొరకకుండా చిక్కకుండా తిరుగుతున్నాడని ఇది పొన్నం ప్రభాకర్ పని తీరని ఎద్దేవా చేశారు. కొత్తపల్లి చిగురుమామిడి హుస్నాబాద్ నాలుగు వరసల రహదారికి ఎలాంటి మందులు రాకపోగా మంజూరు చేయించామని గొప్పలు చెప్పి శిలాఫలకం వేసి శంకుస్థాపన చేయడం తగదన్నారు ఇది హుస్నాబాద్ ప్రజలను మసిపూసి మారేడు కాయ చేయడమేనని విమర్శించారు ప్రస్తుతం ఉన్న రహదారి టిఆర్ఎస్ పార్టీ హయాంలోని నిర్మించినామన్నారు మెడికల్ కళాశాలనే రాలేదని పీజీ కాలేజీ పెట్టడం ఎలా సాధ్యమో మంత్రి పొన్నం ప్రభాకర్ కి తెలియాలని దుయ్యబట్టారు ప్రస్తుతం మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసం ఉంటున్న ఎమ్మెల్యే గెస్ట్ హౌస్ తోపాటు బాలికల జూనియర్ కళాశాల భవనం మాతా శిశు 100 పడకల ఆసుపత్రి గౌరవెల్లి ప్రాజెక్టు 90% వరకు పనులు పూర్తి చేశామని పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణం ఎస్సీ ఎస్టీ గురుకులాలకు పక్కా భవనాలు నిర్మించామని బీసీ మైనార్టీ గురుకులాలను హుస్నాబాద్ కు తీసుకొచ్చామని చెప్పారు ఇవన్నీ బి ఆర్ ఎస్ పార్టీ హయాంలో ముఖ్యమంత్రి ఆనాడు కెసిఆర్ మంజూరు చేసినవి కాదా తాను ఎమ్మెల్యేగా తీసుకొచ్చినవి కాదా అని ప్రశ్నించారు కేవలం కొత్తగా తాను మంజూరు చేయించిన మాత శిశు ఆసుపత్రిలో అదనంగా 100 పడకల మంజూరు మాత్రమే పొన్నం ప్రభాకర్ తీసుకొచ్చాడని, నేడు ఇంజనీరింగ్ తరగతుల నిర్వహణకు తాము కట్టించిన పాలిటెక్నిక్ కళాశాల భవనమే గతైందన్నారు. సమీకృత కార్యాలయాల మినీ కలెక్టరేట్ తోపాటు ఏసీపి కార్యాలయ భవనం ఎన్పీడీసీఎల్ డిఈ కార్యాలయ భవనం మినీ స్టేడియం నిర్మాణం, ఆర్టిఏ కార్యాలయం మహాసముద్రం గండి ప్రాజెక్టు పూడ్చివేత పనులు జాతీయ రహదారి మంజూరు చేయించడం రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేయించడం షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం మార్కెట్ కమిటీలో అదనంగా గోదాముల నిర్మాణం ఇవన్నీ తన హయాంలో జరిగిన పనులు కావా అని ప్రశ్నించారు. అభివృద్ధిలో 100 సంవత్సరాలు ముందుకు తీసుకెళ్తే మాయ మాటలతో ప్రజలను మోసం చేసి ఎన్నికల్లో గెలిచి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా నేడు హుస్నాబాద్ ను కబ్జాలకు దోపిడీకి కేరాఫ్ అడ్రస్ గా మార్చారని ఆరోపించారు ఇలాంటి ఇలాంటి మోసకారి కాంగ్రెస్ ను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు గడచిన పది సంవత్సరాలలో బిఆర్ఎస్ పార్టీ హయాంలో అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు ఎన్ని మంజూరు తీసుకొస్తే భవనాలు పూర్తి చేస్తే ముఖ్యమంత్రి నా ఇంటికి వచ్చిన హుస్నాబాద్ కు సతీష్ కుమార్ ఏం చేయలేదు అని పొన్నం ప్రభాకర్ చెప్పడం విడ్డూరమన్నారు. అవినీతి రహితంగా గత పది సంవత్సరాలు తనహయాంలో పరిపాలన కొనసాగిందన్నారు. ఇప్పుడు పోలీసు పోస్టింగ్లకు ఇతరత్రా రెవెన్యూ పోస్టింగులకు డబ్బులు పెద్ద ఎత్తున చేతులు మారుతున్నాయని ఇలాంటి దోపిడీ హుస్నాబాద్ నియోజకవర్గంలో గడచిన పది సంవత్సరాలలో జరిగిందని ఏ ఒక్క అధికారితో నిరూపించలేరని చెప్పారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న వారి నోటికాడ బుక్కను గొంజుకొని, దొడ్డిదారిలో బీఫామ్ పొంది, అడ్డదారిలో గెలిచిన పొన్నం ప్రభాకర్, హుస్నాబాద్ ను అభివృద్ధి పథంలో తీసుకెళ్లిన నాపై విమర్శలు చేయడం సూర్యుడిపై ఉమ్మి వేసినట్లు ఉటుందని, మంత్రి పొన్నంతో పాటు కాంగ్రెస్ నాయకులు గుర్తెరుగలన్నారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు క్రియాశీలక కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ఐగా బాధ్యతలు తీసుకున్న రాహుల్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నేతలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 28 :** ఎల్లారెడ్డి పేట ఎస్ఐగా పదవి బాధ్యతలు స్వీకరించిన రాహుల్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నేతలు కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎస్.కె సాహెబ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ భాయ్ ఆధ్వర్యంలో టౌన్ అధ్యక్షులు చెన్ని బాబు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ గిరిధర్ రెడ్డి,మర్రి శ్రీనివాస్ రెడ్డి బండారి బాలిరెడ్డి మండల మైనారిటీ అధ్యక్షులు ఎండి రఫీక్ పందిర్ల శ్రీనివాస్ గౌడ్ అంతేర్పుల గోపాల్ సయ్యద్ జహంగీర్, ద్యాగం నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 23వ వార్షిక మహాసభ



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జూన్ 28 :** మన్నెంపల్లి పాల ఉత్పత్తి దారులు సంస్థ ఆవరణ లొ ఈరోజు 23వార్షిక మహాసభ అధ్యక్షులు శ్రీ పోతుగంటి సంపత్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది దీనికి ముఖ్యఅతిథిగా డైరీ రూట్ సూపర్వైజ్ సింగిరెడ్డి మల్లారెడ్డి హాజరయ్యారు దీనిలో భాగంగా సెక్రటరీ గుంటి మధుకర్ ఆదాయ లాభ నష్టాలు వివరించారు సంస్థ వార్షిక 88,99,339 లక్షల టర్నోవర్ చేయగా 5,07,729.77 నిఖర లాభం వచ్చింది. అలాగే సంవత్సరకాలంలో సంఘంలో అత్యధిక పాలు సరఫరా చేసిన ఉత్పత్తి దారులకు ఆవుపాలలో మొదటి బహుమతి కొలకని రాజయ్య ద్వితీయ బహుమతి పారునంది రేఖ గేదపాలలో మొదటి బహుమతి సిర్ర లచ్చయ్య ద్వితీయ బహుమతి కమెరా సంపత్ ఇవ్వడం జరిగింది అలాగే రెండు పాలక వర్గ స్థానాలు పదవీకాలం ముగియడంతో పురుషుల నుండి కొలకని రాజయ్య స్త్రీ నుండి జేజేల కనకమ్మ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పాలక వర్గా సభ్యులు ఖమ్మం ఓదలు పారునంది మల్లేష్ సానగొండ అనిల్ అనగోని రాజయ్య నాంపల్లి తిరుపతి దుర్గం హైమవతి సిబ్బంది రావుల అరవింద్ బినాపెల్లి రాకేష్ కైరీ కౌశిక్ సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు.

## ఊయలకు చేరిన 15 నెలల శిశువు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 28 :** కరీంనగర్ మాత శిశు సంరక్షణ కేంద్రంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఊయల (క్రెడిల్ బేబీ రిసెప్షన్ సెంటర్) లో శనివారం 15 నెలల వయసున్న మగ శిశువును వదిలివేశారు.శిశువును గమనించిన ఆసుపత్రి సిబ్బంది సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డికి సమాచారం ఇచ్చారు. ఆర్ ఎం ఓ నవీన, వైద్య బృందం ఊయల వద్దకు చేరుకొని బాబును పరీక్షించారు.జిల్లా బాలల పరిరక్షణ విభాగానికి సమాచారం ఇచ్చారు.డీసీపీయు సిబ్బంది ఆస్పత్రికి చేరుకొని శిశువును కరీంనగర్ శిశు గృహకు తీసుకెళ్లారు. మరిన్ని వైద్య పరీక్షల కోసం సోమవారం తిరిగి ఆసుపత్రికి తీసుకురానున్నారు. డిసిపిఓ పర్వీన్, శిశు గృహ మేనేజర్ తేజస్వి, సోషల్ వర్కర్లు రమేష్, కవిత ఉన్నారు.

# మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు సేవలు మరువలేనివి

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 28 :**

మాజీ ప్రధాని స్వర్గీయ కీర్తిశేషులు పీవీ నర్సింహారావు సేవలు మరువలేనివని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య లు అన్నారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ భారత ప్రధాని స్వర్గీయ కీర్తి శేషులు పీవీ నరసింహారావు చిత్రపటా నికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పూలమాల లు వేసి జయంతి వేడుకలను జరిపారు ఈ ఠసందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ మాజీ ప్రధాని పీవీ



నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో ఆయన తెచ్చిన సంస్కరణ లు భారతదేశాన్ని కాపాడడం జరిగింద న్నారు ప్రపంచ దేశాలన్నీ హార్థిక మాంద్యం ఎదుర్కొన్న భారతదేశం మాత్రం చెక్కుచెదరకుండా ఉందన్నారు ఉమ్మడి కరీంనగర్ జిల్లా వంగర గ్రామంలో జన్మించిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కేంద్రంలో సరిపడా బలం లేకున్నా తన చాకచక్యంతో ఐదు సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నడిపిన ఘనత ఆయనకే దక్కిందన్నారు కేంద్ర ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా రాష్ట్రంలో మంత్రిగా ముఖ్యమంత్రిగా ఎన్నో పదవులు అలంకరించి ఆ పదవు లకే వన్నెతెచ్చిన వ్యక్తి పీవీ నరసింహా రావు అని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రామ్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ ఎల్లారెడ్డిపేట తాజీ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నేవూరి వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు గిరిధర్ రెడ్డి డైరెక్టర్లు సూడిద రాజేందర్ చెట్టుపెల్లి బాలయ్య మండే శ్రీనివాస్ గుల్లపల్లి లక్ష్మారెడ్డి మాజీ ఎంపిటిసి సభ్యులు నేవూరిరవీందర్‌రెడ్డి,నారా యణరెడ్డి తిరుపతి గౌడ్ రఫీక్ సిరిపురం నరేందర్ సిరిపురం మహేందర్ ద్యాగం నారాయణ పందిర్ల శ్రీనివాస్ అంతేర్పు ల గోపాలు.గుర్రపు రాములు,సోషల్ మీడియా ఇంచార్జ్ ఇలియాస్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# బూత్ లెవల్‌లో మహిళా కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి

**-మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతా రావు దిశా నిర్దేశం**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 28 :** బూత్ లెవల్ నుండి మహిళా కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు పిలుపునిచ్చారు. హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో రాష్ట్రమహిళా కాంగ్రెస్ కమిటీ సమావేశం నిర్వ హించారు.ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి హాజరై జగిత్యాల మహిళా కాంగ్రెస్



నివేదికను కమిటీ కీ అందించి వివరించారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీత రావు మాట్లాడుతూ ప్రతి జిల్లాలో మహిళా కాంగ్రెస్ పటిష్టం చేసేందుకు జిల్లా మహిళా కాంగ్రెస్ బాధ్యులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు . ప్రతి నెల విధిగా మహిళా కాంగ్రెస్ సమావేశాలు నిర్వహించాలని, జిల్లా మండలం, బ్లాక్, బూత్ కమిటీ లు పూర్తి స్థాయిలో ఏర్పాటు చెయ్యాల న్నారు.కమిటీల బాధ్యులు సైతం విధిగా జిల్లా కమిటీ ఇచ్చే సూచనలకు పాటిస్తూ ముందుకు సాగలాన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమం, మహిళా సాధికారతే లక్ష్యంగా ముందుకు సాగుతుందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చెయ్యడమే లక్ష్యంగా ప్రభుత్వం కృత నిశ్చయంతో ముందుకు సాగుతుందన్నారు.ప్రతిపక్షాల విమర్శలు ఎప్పటికప్పుడు తిప్పి కొడుతూ,రాష్ప ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకోని వెళ్లాలని పిలుపు నిచ్చారు.అలాగె రాష్ట్ర శాఖ ఇచ్చే సూచనలు,ఆదేశాలకు అనుగుణంగా మహిళా కాంగ్రెస్ కమిటీలు పని చెయ్యాలని సూచించారని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి తెలిపారు.

# సేవ చేసేందుకు లయన్స్ క్లబ్ చక్కని వేదిక

**చురకలు విలేకరి, రాయికల్, జూన్ 28 :** నిరుపేదలకు సేవ చేయడానికి లయన్స్ క్లబ్ ఒక చక్కని వేదిక అని లయన్స్ క్లబ్ మల్టీపుల్ కౌన్సిల్ చైర్మన్ హనుమండ్ల రాజారెడ్డి అన్నారు.రాయికల్ లయన్స్ క్లబ్ 13వ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం కార్యక్రమం రాయికల్ పట్టణంలోని వివిస్ గార్డెన్‌లో నిర్వహిం చారు. 2024 -25 సంవత్సరంలో చేపట్టిన 83 సేవా కార్యక్రమాల జాబితాను అధ్యక్షులు మచ్చ శేఖర్ సమావేశంలో వివరించి రానున్న నూతన కార్యవర్గానికి సహకరిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్స్ క్లబ్ మల్టీపుల్ కౌన్సిల్ చైర్మన్ హనుమండ్ల రాజారెడ్డి,రీజియన్ చైర్ పర్సన్ గుంటుక సురేష్ హాజరై 2025 -26 సంవత్సర నూతన అధ్యక్షులుగా కొత్తపెల్లి రంజిత్,ప్రధాన కార్యదర్శి బొడగం అంజిరెడ్డి,కోశాధికారి బెక్కం తిరుపతి,ఉపాధ్యక్షులు వాసం స్వామి,ఎర్ర సుమన్,జి ఎస్టి కోఆర్డినేటర్ బొమ్మకంటి నవీన్,జి ఏంటి కోఆర్డినేటర్ వాసం ప్రసాద్,జి ఎల్ టి పారిపెల్లి కోఆర్డినేటర్ శివప్రసాద్‌లచే ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత సంవత్స రం చేపట్టిన సేవా కార్యక్రమాలను అభినందించారు. సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగించడంలో ముందు వరుసలో ఉన్న రాయికల్ లయన్స్ క్లబ్ ఆ స్థానాన్ని సుస్థిర పరుచుకోవాలని సూచించారు. శుద్ధ నీటి కేంద్రం,బాడీ ఫ్రీజర్ లాంటి శాశ్వత సేవలతో పాటు భవిష్యత్తులో నిరుపేద ప్రజలకు ఉపయోగపడే మరిన్ని శాశ్వత సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళిక రూపొందిం చుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు కంటి వైద్య శిబిరాలు,మొక్కల పెంపకం యొక్క ప్రాముఖ్యత, పర్యావరణ పరిరక్షణ,విద్యార్థులకు విద్య పట్ల ప్రోత్సాహం,విద్య ఉపకరణాల కల్పన, ఆరోగ్యం, నిరుపేదలకు



ప్రోత్సాహం లాంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అనంతరం నూతన అధ్యక్షులు కొత్తపెల్లి రంజిత్ మాట్లాడుతూ క్లబ్ సభ్యుల సహకారంతో రాయికల్ పట్టణంతో పాటు మండలం లోని గ్రామీణ ప్రాంతాల్లో లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలను చేపడతామ న్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మచ్చ శేఖర్,మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు,జోన్ చైర్పర్సన్ ప్రకాష్,ఎక్స్టెన్షన్ చైర్ పర్సన్ ఆడెపు మధు,ప్రోగ్రాం చైర్మన్ బత్తిని భూమయ్య ,మాజీ జోన్ చైర్పర్సన్ మ్యాకల రమేష్, కాటిపెల్లి రాంరెడ్డి,కోశాధికారి కడకుంట్ల నరేష్, కోశాధికారి కట్ల నర్సయ్య,మాజీ అధ్యక్షులు గంప ఆనందం,దాసరి గంగాధర్,ఎద్దండి దివాకర్, కొమ్ముల ఆదిరెడ్డి,ఎంజెఎఫ్ ఇందూరి గంగాధర్, క్లబ్ సభ్యులు కట్కం కళ్యాణ్, కొయ్యేడి మహిపాల్,ఆడెపు రాంప్రసాద్, నిమ్మల వెంకట్ రెడ్డి, ఎలిగేటి అనీల్, సుధావేణి మురళి గౌడ్,సామల్ల గోపాల్, కనపర్తి శ్రీనివాస్, మండల్ శ్రీనివాస్,జిల్లాల సూర్యం రెడ్డి, సాంబారు శ్రీనివాస్,మోర రామ్మూర్తి ,శ్రీ గద్దె రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



**చురకలు విలేకరి, కోరుట్ల, జూన్ 28 :** ప్రభుత్వ పాఠశాలల లో నే నాణ్యమైన విద్య అందుతుందని పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినిపెల్లి ఆనంద్ రావు, యాళ్ల అమర్నాథ్ రెడ్డిలు అన్నారు. ఎన్నమనేని విజయలక్ష్మి ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం ఎంపీపీఎస్ ఐలాపూర్ మండల కోరుట్ల పదవి విరమణ సన్మాన మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో ఫ్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభమయ్యాయని ప్రైమరీ పాఠశాలలో కృత్రిమ మేధ తరగతులు కూడా ప్రారంభమయ్యాయని తెలిపారు. విద్యార్థులందరని ప్రభుత్వ పాఠశాలలో చేరిపించాలని కోరారు. అనంతరం విజయలక్ష్మి సేవలను కొనియాడి, విజయలక్ష్మి ని ఘనంగా సన్మానించారుఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు నరసింహమూర్తి పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సర్తాజ్ అహ్మద్, అనిల్ రావు, నరేందర్, గంగ మోహన్,జ్యోతిలక్ష్మి పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరికి తప్పిన ప్రమాదం



**చురకలు ప్రతినిధి, కోరుట్ల, జూన్ 28 :** మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు పెను ప్రమాదం తప్పింది. జగిత్యాల జిల్లా పర్యటనలో భాగంగా కోరుట్ల, మెట్ పల్లిలో జరిగిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి తిరుగు ప్రయాణంలో ఆయన ప్రయాణిస్తున్న కారు.ప్రమాదానికి గురైంది. మెట్ పల్లి నుండి తన కాన్వాయ్ లో వస్తున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆరపేట వద్దకి రాగానే వేరే కారు వచ్చి కాన్వాయ్ లోని కారుని బలంగా ఢీకొట్టింది. దీంతోమంత్రి ప్రయాణిస్తున్న కారు ముందు టైరు ఊడిపోయింది. అయితే మంత్రి అడ్లూరికి ఎలాంటి ప్రమాదం కాకపోవడంతో అభిమానులు, కార్యకర్తలు ఊపిరి పీల్చుకున్నారు. అయితే వేరే కారులో మంత్రి లక్ష్మణ్ కుమార్ ధర్మపురిలోని క్యాంపు కార్యాలయానికి వెళ్లిపోయారు. ఇదిలా ఉండగా గత సంవత్సరం విప్ హోదాలో ఒకసారి కారు ప్రమాదం జరుగగా అడ్లూరి స్వల్ప గాయాలతో బయటపడగా మంత్రి అయ్యాక ఇది రెండో ప్రమాదం.

## రాష్ట్ర మంత్రిని కలిసిన మెట్‌పల్లి మైనారిటీ నాయకుడు

**చురకలు ప్రతినిధి కోరుట్ల, జూన్, 28 :** కోరుట్ల పట్టణంలోని జిఎస్ గార్డెన్స్‌లో నిర్వహించబడిన సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఎస్సి, ఎస్టి, మైనారిటీ, వికలాంగ పెన్షన్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈ కార్యక్రమా నికి హాజరైన మెటుపల్లి పట్టణ 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్



అబ్దుల్ జాకీర్ మంత్రివర్యులను మర్యాదపూర్వకంగా కలిసారు. మైనారిటీ వర్గాల అభివృద్ధి కోసం స్వయంఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కుట్టు మిషన్ల పంపిణీ చేయాలని వినతిపత్రాన్ని మంత్రి కి అందించారు. మైనారిటీల అభివృద్ధి పట్ల ప్రభుత్వం పట్టు పట్టిన విధానాన్ని అభినందించిన జాకీర్ ఇలాంటి సంక్షేమ పథకాలు మరింత మందికి అందాలని అభిప్రాయపడ్డారు.

# విద్యుత్ షాక్ వల్ల మరణించిన కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం

**-మంత్రి లక్ష్మణ్, ఎమ్మెల్యే సంజయ్ చేతుల మీదుగా చెక్కుల పంపిణీ**



**చురకలు ప్రతినిధి,కోరుట్ల, జూన్ 28 :** కోరుట్ల పట్టణంలో ఇటీవల గణపతి విగ్రహాల తయారీ కేంద్రం వద్ద విద్యుత్ షాక్ కారణంగా జరిగిన దుర్ఘటనలో బాధితులుగా మారిన ఎల్లుట్ల సాయి, అల్వాల వినోద్ మరణించడం నేపథ్యంలో వారి కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేయడంలో ప్రభుత్వం ముందడుగు వేసింద అని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కలిసి ఇద్దరు బాధిత కుటుంబాలకు రూ.10 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున పరిహారం అందజేయబడినది. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ఈ బాధాకర ఘటన మనందరినీ కలచివేసింది. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందనీ వారిని మనందరం మానసికంగా,ఆర్థికంగా ప్రోత్సహించాలి అని తెలిపారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింహారావు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు,నాయకులు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# కుటిల రాజకీయాలకు తెరలేపిన బిజెపి

**-బిజెపి నాయకుల వ్యాఖ్యలు దయ్యాలు వేదాలు వల్లిచ్చినట్టున్నాయి**

**-సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 28 :**

మతం పేరుతో కులం పేరుతో లబ్ది పొందాలని కుటిల రాజ కీయాలు చేయడం బిజెపికి వెన్నతో పెట్టిన విద్య అని నిన్నటి వరకు కరీంనగర్ అభివృద్ధికి బండి సంజయ్ ఒక్క రూపాయి తేలేదన్న వ్యక్తి ఈ రోజు బండి సంజయ్ అభివృద్ధి ప్రదాత అని మాట్లాడడం చూస్తే ఊసరవెల్లులు సుగ్గుపడుతున్నాయని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వార్డుల పునర్వి భజన ప్రక్రియలో ఎక్కడా కూడా కాంగ్రెస్ పార్టీ జోక్యం చేసుకోలేదని పచ్చ కామెర్ల వ్యాధి ఉన్నోళ్లకు లోకమంతా పచ్చగ కనిపించినట్టు గతంలో వీరి హాయంలో జరిగినట్టే ఇప్పుడు జరిగినట్టు భ్రమ పడుతున్నారని నరేందర్ రెడ్డి విమర్శించారు. అధికా రులు అందరి వినతులను పరిగణనలోకి తీసుకుని ప్రక్రియ పారదర్శకంగా చేసిం ద్రు అని నరేందర్ రెడ్డి అన్నారు. అనవ సర ఆరోపణలు చేసి లబ్ది పొందాలని చూస్తే ప్రజలు కర్రు కాల్చి వాత పెడతారని నరేందర్ రెడ్డి మండిపడ్డారు. ఊసర వెల్లుల మాటలు ప్రజలు నమ్ముతారనుకుంటే అది పొరపాటని ఎన్నికలొస్తున్నాయంటే చాలు బిజెపి కుటిల రాజకీయాలకు తెర లేపుతుందని నరేందర్ రెడ్డి విమర్శించారు. ఈ విలేకరుల సమావేశంలో శ్రవణ్ నాయక్,జిడి రమేష్,దన్నా సింగ్,దండి రవీందర్, ఆస్థాపురం రమేష్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,బషీర్,భారీ, సాయిరాం, రాజ్ కుమార్,షభాన,అంజయ్య తదితరులుపాల్గొన్నారు.

# సంయమనం పాటిస్తున్నా...సహనాన్ని పరీక్షించొద్దు

**-రసమయికి ఎమ్మెల్యే కవ్వంపల్లి హెచ్చరిక**



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జూన్ 28 :** గత బీఆర్ఎస్ హయాంలో అక్రమాలకు,ఆక్రమణలకు పాల్పడిన వారి భరతం పడతానని, ఎవరినీ వదిలే ప్రసక్తే లేదని మానకొండూర్ శాసన సభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. శనివారం ఎల్ఎండీ కాలనీలో క్యాంపు కార్యాలయంలో తిమ్మాపూర్ మండలానికి చెందిన సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు ఆయన చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నియోజక వర్గ అభివృద్ధికి పాటుపడు తుంటే పనీ పాట లేని రసమయి బాలకిషన్ , అతని అనుచరులు అడ్డగోలుగా ఆరోపణలు చేస్తూ బురుదజల్లే ప్రయత్నం చేస్తున్నార న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంత కాలంగా పథకం ప్రకారం అసత్యపు ఆరోపణలతో దుష్ప్రచారం కొనసాగిసున్నారని, అప్పుడప్పుడు ఖండించినా తీరుమార్చుకోవడం లేదన్నారు. ఇంత కాలం సంయమనం పాటిస్తూ వస్తున్నానని, ఇంకా సహనాన్ని పరీక్షించొద్దని కవ్వంపల్లి పేర్కొన్నారు. ఇక నుంచి ఎవరినీ వదిలి పెట్టే ప్రసక్తే లేదని ఆయన తేల్చి చెప్పారు. ఇప్పటికే బీఆర్ఎస్ నేతల అక్రమ కట్టడాలను, ఆక్రమణలు తొలగించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇక ముందు కూడా అలాంటి అక్రమార్కుల భరతం పడతానని ఆయన హెచ్చరించారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన దళిత బందులో అనేక అవకతవకలు జరిగాయని, బీఆర్ఎస్ కార్యకర్తలనే లబ్ధిదారులుగా ఎంపిక చేశారని, లంచాలు తీసుకొని యూనిట్లు ఇప్పించిన విషయం మానకొండూర్ నియోజకవర్గ ప్రజలందరికీ తెసుసని ఆయన పేర్కొన్నారు. దళిత బంధులో మూడు లక్షలు తీసుకొంటున్నారని సాక్షాత్తు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పిన విషయాన్ని ఆయన ఉటంకించారు. పదేళ్ల అధికారం కట్టబెడితే ఆటపాటలతోనే కాలం గడిపిన రసమయి పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టించిన పాపాన పోలేదని, పేదల సంక్షేమాన్ని గాలికొది లారని ఎద్దేవా చేశారు. పదేళ్ల కాలంలో ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఎన్ని కట్టించావో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పేదలకు ఇళ్లు ఇవ్వలేని రసమయి కూడా పేదోళ్లకు ఇళ్లు ఇస్తుంటే జీర్ణించుకోలేక ఆ పథకం అమలుపై విషం చిమ్ముతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నదని చెప్పారు. వాస్తవాలు తెలుసుకోకుండా వాగడం సరికాదన్నారు. పేదల సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం కావాలని, ఆ లక్ష్య సాధన కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తున్నదని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి చెప్పారు. అమలులో ఉన్న ఉచిత బస్సు ప్రయాణాలపై బీఆర్ఎస్ వాళ్లు చెత్తవాగుడు వాగుతూ మహిళలను అవమానపరుస్తున్నారని ఆయన విమర్శించారు. ఉచిత విద్యుత్ ప్రయోజనాలను పేదలు పొందుతున్నా రన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని దొడ్డు బియ్యానికి బదులుగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రైతులకు 2 లక్షల వరకు రుణాలను మాఫీ చేశామని, తాజా రైతు భరోసా కింద 9000 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. గత ప్రభుత్వంలో సీఎంఆర్ఎప్ చెక్కుల మంజూరు కావడం గగనమయ్యేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక చెక్కుల మంజూరు వేగవంతమైందన్నారు. ఇప్పటి వరకు మానకొండూర్ నియోజక వర్గంలో 5557 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 14.98 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందిం దని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వివ రించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ఎల్ గౌడ్, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, సిరిగిరి రంగారావు,కుంట రాజేందర్ రెడ్డి,చింతల లక్ష్మారెడ్డి,కొత్త తిరుపతిరెడ్డి, రాములు యాదవ్, మాచర్ల అంజయ్య, గొట్టెముక్కుల సంపత్ రెడ్డి, బుధారపు శ్రీనివాస్, కొత్త రాజిరెడ్డితోపాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లులను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**చురకలు విలేకరి, కొడిమ్యాల, జూన్ 28 :** కొడిమ్యాల మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో గల శ్రీ హరిహర ఆగ్రో ఇండస్ట్రీస్, శ్రీ అమృత ఆగ్రో ఇండస్ట్రీస్ మిల్లులను శనివారం జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత తనిఖీ చేశారు. ఈ మిల్లులు సీజన్ 2023-24కు సంబంధించి ప్రభుత్వానికి చెల్లంచవలసిన సిఎంఆర్ గడువు తేదీ లోపల చెల్లించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎం సివిల్ సప్లై జితేంద్ర ప్రసాద్, డిటిసిఎస్ మల్యాల కట్ట విష్ణు, ఫుడ్ ఇన్స్పెక్టర్ స్వామి, ఆర్ఐ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సెల్ టవర్ నిర్మాణం ఆపాలని మంత్రికి వినతి



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 28 :** ధర్మపురి పట్టణంలోని పదవ వార్డులో నిర్మాణం అవుతున్న సెల్ టవర్ నిర్మాణాన్ని ఆపివేయాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు 10వ వార్డు కాలనీవాసులు శనివారం క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. వెంటనే స్పందించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి ప్రజలకు ఇబ్బంది కలిగించే పనులు చేయవద్దని, వెంటనే నిర్మాణం ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సుమారు 50 మంది మహిళలు కాలనీ వాసులు మంత్రిని కలిసి వినతిపత్రం అందించారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**-ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇళ్ల స్థలాలు ఇచ్చాము ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి చేస్తున్నాం**

**-సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 28 :** బైపాస్ రోడ్డులోని స్పోర్ట్స్ స్కూల్ వద్ద దాదాపు ఇరవై సంవత్సరాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వంలో జర్నలిస్టులకు దాదాపు అయిదు ఎకరాలలో ఇండ్ల స్థలాలు మంజూరు చేశామని మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. పదిలక్షలు సుడా నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని మల్కాపూర్ శివారులో జర్నలిస్టులకు కేటాయించిన స్థలాన్ని కూడా అభివృద్ధి చేస్తామని అక్కడ సమస్యలేమైనా ఉంటే సంభందిత మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని అన్నారు.

# మంథని ప్రాంత అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి

**-రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు**
**-అభివృద్ధి పనులలో భూములు కోల్పోయే రైతులకు న్యాయమైన పరిహారం అందిస్తాం**
**-పారిశ్రామిక వాడ ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి అవకాశాల కల్పన**
**మంథని పట్టణంలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన మంత్రి శ్రీధర్ బాబు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని), జూన్ 28 :** మంథని ప్రాంత అభివృద్ధికి ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు.శనివారం మంథని పట్టణంలో రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ,మంథని ప్రాంతంలో మౌలిక సదుపాయాల పెద్ద ఎత్తున అభివృద్ధి చేయాలని సీఎం,రోడ్లు భవనాల శాఖ మంత్రి సహకారంతో కృషి చేస్తున్నామని అన్నారు.గోదావరి నది పై మంథని నుంచి శివారం వరకు 125 కోట్లతో చేపట్టిన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు,162కోట్ల రూపాయల తో మంథని పట్టణానికి 9.4 కిలో మీటర్ల మేర 4 లైన్ రింగ్ రోడ్డు పనులకు, 22 కోట్లతో 50 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులకు భూమి పూజ చేశామని అన్నారు.హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం,రింగ్ రోడ్డులో భూములు కోల్పోయే రైతులకు నష్టపరిహారం అందించి అందరికీ న్యాయం చేస్తామని అన్నారు.హై లెవెల్ బ్రిడ్జి,రింగ్ రోడ్డు వల్ల మంథని, మంచిర్యాల, చెన్నూరు, మహారాష్ట్ర రాకపోకల పెరుగుతాయని అన్నారు.హై లెవెల్ బ్రిడ్జి వల్ల వాణిజ్యం పెరుగుతుందని, దీని నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మంత్రి కోరారు.మంథని పట్టణంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఉపయోగపడేలా అన్ని హక్కులతో నూతన ఆసుపత్రి నిర్మాణం జరుగుతుందని అన్నారు. న్యాయవాదుల కోరిక మేరకు మందిని పట్టణంలో జ్యుడీషియల్ క్వార్టర్స్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని మంత్రి కలెక్టర్‌కు సూచించారు. మంథని ప్రాంతంలో పారిశ్రామిక వాడ ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ చేసి పరిశ్రమలు ఆకర్షించి స్థానికంగా యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.మంథని ప్రాంత అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని,అభివృద్ధి పనులకు అవరోధాలు సృష్టించవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ. సురేష్,అధికారులు, ప్రజా ప్రతినిధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంథని సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా పని చేయాలి

**-పైలెట్ ప్రాజెక్టు క్రింద ఒక రేషన్ షాపు వద్ద సూపర్ మార్కెట్ ఏర్పాటుకు ప్రణాళిక**
**-ఎస్సారెస్పీ కాల్వలలో సిల్ట్ తొలగింపు చర్యలు తీసుకోవాలి**
**-శివ కిరణ్ గార్డెన్స్‌లో 4 మండలాల అభివృద్ధి పనుల పై సమీక్ష నిర్వహించిన మంత్రి శ్రీధర్ బాబు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని), జూన్ 28 :**
మంథని సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా పని చేయాలని రాష్ట్ర ఐ.టి,పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. విద్యుత్ శాఖ, పౌరసరఫరాల శాఖ, సింగరేణి,జాతీయ రహదారుల భూసేకరణ, వైద్య శాఖ, మిషన్ భగీరథ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, విద్యాశాఖ, నీటిపారుదల శాఖ పని తీరు సంబంధిత అధికారులు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,మంథని ప్రాంతంలో రైతులకు ఎరువులు విత్తనాలు స్టాక్ కొడుతూ ఉందని దుష్ప్రచారం జరుగుతుందని, మన దగ్గర అవసరానికి మించి స్టాక్ సమృద్ధిగా అందుబాటులో ఉందని ఎవరు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. భవిష్యత్తు విద్యుత్ అవసరాలను, పీక్ డిమాండ్ దృష్టిలో ఉంచుకొని మంథని ప్రాంతంలో అవసరమైన సబ్ స్టేషన్, అదనపు విద్యుత్ లైన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.గంగదేవిపల్లి లో సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు వారం రోజులలో శంకుస్థాపన చేయాలని, మచ్చుపేట లో 132 కేవి సబ్ స్టేషన్ ఏర్పాటు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. మంథని పట్టణంలో విద్యుత్ సరఫరా హెచ్చుతగ్గులు (ఫ్లక్చువేషన్) జరుగుతుందని,దీనిని వెంటనే ఎస్ఈ ప్రత్యేకంగా సమీక్షించి పరిష్కరించాలని అన్నారు. ప్రతి సబ్ స్టేషన్ వారిగా గ్రామాల్లో విద్యుత్ సరఫరా సమస్యలు లేకుండా పరిష్కరించాలని, రాబోయే 3 నెలల పాటు విద్యుత్ సరఫరా చాలా కీలకమని, అధికారులు అప్రమత్తం ఉండాలని మంత్రి తెలిపారు.సన్న బియ్యం సరఫరాకు సంబంధించి ప్రజలలో స్పందన తెలుసుకోవాలని అన్నారు. మంథని పరిధిలో నూతనంగా 1417 రేషన్ కార్డులు జారీ చేశామని, 12 వేల 559 సభ్యులకు అదనంగా రేషన్ అందుతుందని అన్నారు.అర్హులైన ప్రతి పేద కుటుంబానికి తప్పనిసరిగా పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు రేషన్ కార్డులు జారీ చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంలో ఎక్కడ కోతలకు ఆస్కారం ఉండడానికి వీలు లేదని అన్నారు. మంథని ప్రాంతంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద రేషన్ షాపు వద్ద చిన్న సూపర్ మార్కెట్ ఏర్పాటు చేసే దిశగా ప్రణాళికలు తయారు చేయాలని కలెక్టర్ కు మంత్రి సూచించారు. రేషన్ షాపు లకు ప్రత్యేక గుర్తింపు ఉండేలా చూడాలని అన్నారు.మంథని ఆసుపత్రికి వచ్చేరోగులను అధికంగా గోదావరిఖని, పెద్దపల్లి ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఈ పద్ధతి వెంటనే మార్చుకోవాలని, ఆసుపత్రికి వచ్చే రోగులను తప్పనిసరిగా అటెండ్ కావాలని మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.మంథని ఆసుపత్రిలో బయో మెట్రిక్ విధానం ద్వారా అటెండెన్స్ నమోదు చేయాలని అన్నారు. ఆసుపత్రి పని తీరు పై ప్రత్యేకంగా వచ్చే నెల సమావేశం ఉంటుందని , పని తీరు ఇంప్రూవ్ కావాలని అన్నారు. మంథని ప్రాంతంలో వైద్య శాఖ పరిధిలో సబ్ సెంటర్ల నిర్మాణ పనుల పురోగతి పై సమీక్ష నిర్వహించి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకుని రావాలని మంత్రి డి.ఎం.హెచ్.ఓను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవసరమైన అన్ని పరికరాలు,సామాగ్రి అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్‌కు మంత్రి సూచించారు. మంథని ప్రాంతంలో ఉన్న ఎస్సారెస్పీ కాల్వలలో సిల్ట్ తొలగింపు చర్యలు తీసుకోవాలని, రాబోయే నెల రోజుల్లో యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రతి సంవత్సరం రెగ్యులర్ గా ఉపాధి హామీ పనుల క్రింద కాల్వల డీ సిల్టింగ్ జరగాలని అన్నారు.మంథని ప్రాంతంలో పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టుల డిపిఆర్ పూర్తి చేయాలని అన్నారు.పోడు భూముల పట్టాలు ఉన్న రైతులను ఎట్టి పరిస్థితు ల్లో ఇబ్బందులకు గురి చేయవద్దని, ఎక్కడా కొత్తగా అటవీ నరికివేత జర్గకుండా జాగ్రత్త వహించాలని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో నూతన బస్సు రూటు కనీసం 10 రోజులు నడపాలని అన్నారు.మంథని డిపో బస్టాండ్ ఆధునీకరణ పనులు ప్రారం భించాలని, త్వరలోనే రవాణా శాఖ మంత్రి చే శంకుస్థాపన చేయడం జరుగుతుందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లో సిమెంట్, స్టీల్, ఇటుక ధరలు పెరగకుండా చూడాలని అన్నారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సుందిళ్ళ గ్రామంలో సింగరేణి మైనింగ్ లీజు భూముల పరిహారం అర్హులకు అందించేందుకు ఎంజాయ్ మెంట్ సర్వే చేశామని, గ్రామ సభ నిర్వహించి అర్హులైన వారికి మాత్రమే పరిహారం అందేలా కృషి చేస్తున్నామని అన్నారు. జాతీయ రహదారి సంబంధించి పెండింగ్ భూ సేకరణ 80 శాతం అవార్డు పాస్ చేశామని,వీరికి త్వరలోనే పరిహార చెల్లింపులు పూర్తి చేస్తామని అన్నారు.అంతకు ముందు రామగిరి, ముత్తారం,మంథని,మండలాలకు సంబంధించి 4 కోట్ల విలువ గల కళ్యాణ లక్ష్మి,సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ. సురేష్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దత్తత కార్యక్రమం అభినందనీయం



**-టెంపుల్ సిటీగా ధర్మపురి అభివృద్ధి**
**-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 28 :** విద్యార్థి దత్తత కార్యక్రమం పేరిట నిరుపేద విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందిస్తూ చేయూత నీయడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ,వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థి దత్తత కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల కు స్కూల్ బ్యాగుల పంపిణీ కార్యక్రమానికి మంత్రి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.విద్యార్థి దత్తత కార్యక్రమంలో భాగంగా ధర్మపురి , బీర్పూర్ మండలాలలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 650 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులు మంత్రి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉపాధ్యాయులు గొల్లపెల్లి గణేష్ నేతృత్వంలోని మిత్రబృందం సామాజిక వేదిక ద్వారా దాతలు,విద్యాభిమానుల ద్వారా నిధులు సేకరించి పేద విద్యార్థులకు బ్యాగులు, అవసరమైన విద్యా సామగ్రిని అందించడం అభినందనీయమని, 2014 లో ప్రారంభించిన విద్యార్థి దత్తత కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు 3200 మంది విద్యార్థులకు బ్యాగులు అందించడం ఆదర్శనీయమన్నారు.పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయులు సామాజిక సేవా కార్యక్రమాలలో పాలు పంచుకోవడం అందరికీ స్ఫూర్తిని అందిస్తున్నదని చెప్పారు. ఇటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య,వైద్యం, సాగు,త్రాగునీటి అవసరాలకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నదని తెలిపారు. టెంపుల్ సిటీగా ధర్మపురి ని తీర్చిదిద్దుతానని రాబోవు గోదావరి పుష్కరాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే నిరుపేద విద్యార్థులకు బ్యాగులు అందించిన దాతలు, కార్యక్రమ కన్వీనర్ డా.గొల్లపెల్లి గణేశ్ ను వక్తలు అభినందించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండ్యాల మహేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో విశిష్ట అతిథిగా జగిత్యాల జిల్లా విద్యాధికారి కే రాము, ధర్మపురి మండల విద్యాధికారిని సీతాలక్ష్మి, బీర్పూర్ మండల విద్యాధికారి నాగభూషణం,గొల్లపల్లి మండల విద్యాధికారి శ్రీమతి జమున దేవి, సెక్టోరియల్ ఆఫీసర్ మహేష్, పిఆర్టియు అధ్యక్ష కార్యదర్శులు ఆనందరావు, అమర్నాథ్ రెడ్డి వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, దాతలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి 'పొన్నం' చేయూత



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జూన్ 28 :** తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామానికి చెందిన సానగొండ ఐలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా మాజీ ఉపసర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్ బాధిత కుటుంబాన్ని శనివారం పరామర్శించారు. ఐలయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. అనంతరం, కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.గ్రామంలో సామాజిక సంబంధాలను, సహకారాన్ని ప్రతిబింబిస్తూ పొన్నం బాధిత కుటుంబానికి ఆదుకునే స్ఫూర్తిని చాటారు. కార్యక్రమంలో గుంటి కిష్టయ్య, పోతుగంటి సంపత్, సానగొండ సది, గుంటి రామచందర్, సానగొండ ఐలయ్య,ఆలువాల కనకరాజేశం, సదగొండ సదయ్య, అసోద అంజయ్య, కమలాకర్, అంజయ్య, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.